RNI: TELTEL12215

https://youtube.com/@PrabhathasuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :188 EDITOR: CHERUKU UPENDAR, DATE : THURSDAY 23 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 188 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 23 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## సమాజ నిర్మాణంలో పటిష్టమైన పునాది విద్య

**శ్రీ సత్యసాయి యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ**

**విద్యార్థులకు పిహెచ్‌డిలు, పిజి పట్టాలు, బంగారు పతకాలు ప్రదానం**



**అనంతపురం- ప్రభాత సూర్యుడు:** ఒక భవన నిర్మాణానికి పునాది ఎంత ప్రధానమైనదో సమాజ నిర్మాణానికి విద్య అంతటి ప్రధానమైనది' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ పేర్కొన్నారు. బుధవారం

మిగతా 2లో

## మోడీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

**- నల్లగొండలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే**



నల్గొండ- ప్రభాత సూర్యుడు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని, వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే విమర్శించారు. రాష్ట్రంలో ఈసారి జరిగేవి అతి ముఖ్యమైన ఎన్నికలని, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తెలంగాణ మరింత ముందుకు వెలుతుందని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్ అధ్యక్షతన బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో

మిగతా 2లో

# బీఆర్ఎస్ ఓటమి ఖాయం

## ఎన్నికల ప్రచారాల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

గజ్వేల్- ప్రభాత సూర్యుడు



ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల పేర్లు చెప్పి ప్రజలను ఓట్లు అడిగే దమ్ముందా అంటూ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. మరో వారంలో జరిగే ఎన్నికల్లో 80కి పైగా సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్, సిద్దిపేట జిల్లా గజ్వేల్, సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగసభల్లో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో జరిగిన సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం, పేదల రాజ్యమని తెలిపారు. బీఆర్ఎస్ రాజ్యం అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం, భూములు కొల్లగొట్టే రాజ్యం, అక్రమ ఇసుక రాజ్యమన్నారు. బిడ్డ కవితను నిజామాబాద్ ప్రజలు బండకేసి కొడితే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి తన కుటుంబాన్ని బాగుచేసుకున్నారని, మరి ప్రజల బతుకులు మారాయా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి, పసుపు, ఎర్రజొన్న పంటలు పండిస్తారని, వారి తరపున మాట్లాడకుండా ఇక్కడి రైతాంగానికి స్థానిక ఎమ్మెల్యే నష్టం చేశారని విమర్శించారు. పసుపు బోర్డు తెస్తానన్న ఎంపీ కనబడకుండా పోయాడని

మిగతా 2లో

తుది దశకు 'ఉత్తరకాశీ' టన్నెల్ ఘటన

## సహాయక కార్యక్రమాలు



డెహ్రాడూన్-ప్రభాత సూర్యుడు

ఉత్తరాఖండ్‌లో టన్నెల్ కూలిపోయిన ప్రమాదం నుంచి కార్మికులను వెలికితీతకు జరుగుతున్న సహాయక కార్యక్రమాలు తది దశకు చేరుకున్నాయి. కేవలం మరోక 12 మీటర్లు డ్రిల్లింగ్ చేస్తే కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకుని రావచ్చునని బుధవారం సాయంత్రం ఆధికారులు వెల్లడించారు. అన్ని అనుకూలిస్తే బుధవారం రాత్రికే కార్మికులు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. 'కార్మికులు 57 మీటర్ల దూరంలో భూగర్భంలో చికుకున్నారని భావిస్తున్నాం. ఇందులో ఇందులో ఇప్పటి వరకూ 45 మీటర్లు డ్రిల్లింగ్ పూర్తి చేశాం. కాబట్టి మరో 12 మీటర్ల దూరం మాత్రమే మిగిలిఉంది' అని ఉత్తరాఖండ్ రోడ్డు రవాణ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. రాష్ట్రంలో ఉత్తరకాశీ జిల్లాలో ఈ నెల 12న నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ సొరంగంలో 41 మంది కార్మికులు వరసగా 11 రోజుల పాటు చికుకుని ఉన్నారు. వీరికి ఆహారం, నీరు, ఆక్సిజన్, ఔషధాలను పైప్ ద్వారా పంపిస్తున్నారు.

తెలంగాణలో

## అధికారంలోకి వచ్చేది మేమే..!

**- సూర్యాపేట సభలో బీఎస్పీ జాతీయ అధ్యక్షులు మాయావతి**




సూర్యాపేట- ప్రభాత సూర్యుడు

తెలంగాణలో రాబోయేది బీఎస్పీ సర్కారేనని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జాతీయ అధ్యక్షులు మాయావతి ధీమా వ్యక్తం చేశారు. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమారే కాబోయే ముఖ్యమంత్రి అని తెలిపారు. సూర్యాపేటలోని గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ సంపన్న వర్గాల కోసం పనిచేస్తున్నాయని, కానీ బీఎస్పీ మాత్రం బహుజన వర్గాల కోసం ప్రజల విరాళాలతో నడుపబడుతున్న ఏకైక పార్టీ అని తెలిపారు. తెలంగాణలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని, శాంతి భద్రతలు క్షీణించా యని, ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవని.. భ్రష్టాచార్

మిగతా 2లో

# బీఆర్ఎస్‌దే విజయం

## కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం : ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

మహబూబ్ నగర్- ప్రభాత సూర్యుడు




రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని, ముఖ్యంగా రేవంత్‌రెడ్డి రెండు నియోజకవర్గాల్లోనూ చిత్తుగా ఓడిపోతారని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టంచేశారు. కేసీఆర్ బతికున్నంత కాలం తెలంగాణలో మతతత్వవాదులకు తావు లేదని సెక్యులర్ విధానాన్ని కాపాడుతామని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ధరణి తొలగిస్తే తెలంగాణలో భూమాత కాదు భూమేత వస్తుందని అన్నారు. బుధవారం కొడంగల్, తాండూరు, పరిగి, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. తాను ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నా కాబట్టే రైతుల కష్టాలు, బాధలు తనకు తెలుసన్నారు. రేవంత్‌రెడ్డి ఏనాడైనా వ్యవసాయం చేశారా.. పొలం దున్నారా.. అవన్నీ తెలియవు కాబట్టే ఉచిత విద్యుత్, రైతు బంధుపై నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేనే సీఎం అనేవాళ్లు కాంగ్రెస్‌లో 15మంది ఉన్నారన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంత్ సీఎం అయ్యేది అంటూ వ్యాఖ్యానిం చారు. ఆయన సీఎం అవ్వారని ఓటేస్తే.. కొడంగల్ పరిస్థితి మొదటికే వస్తుం దని అన్నారు. భూకబ్జా దారుడైన రేవంత్.. సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం అని, వారి పాలనలో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మన భూములు మనకు కాకుండా చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.200 పింఛన్ ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2000 ఇచ్చినట్టు

మిగతా 2లో

రేపు ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు పై

## సుప్రీంలో విచారణ

**ఎంపీ రఘురామకృష్ణరాజు పిటిషన్ దాఖలు**



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఎంపీ రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్.. సుప్రీంకోర్టులో రేపు (శుక్రవారం) విచారణకు రానుంది. అక్రమాస్తుల కేసులో గత పదేండ్లుగా జగన్ బెయిల్ పై ఉన్నారని, కేసులపై విచారణ వేగవంతం చేయాలని గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామ పిటిషన్ చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. అనంతరం రఘురామ పిటిషన్‌ను కొట్టివేస్తూ న్యాయస్థానం తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో

మిగతా 2లో

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమాగం

**- చౌటుప్పల్, కోదాడ రోడ్‌షోల్లో కేటీఆర్**

చౌటుప్పల్- ప్రభాత సూర్యుడు




డబ్బు ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు వచ్చిన పచ్చి రాజకీయ అవకాశవాదులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడించాలని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు నిచ్చారు. డిసెంబర్ 3 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద.. కోడళ్ళకు రూ. 3000, ఆసరా పింఛన్ అందుకుంటున్న అత్తలకు రూ.5000 పెన్షన్ ఇవ్వబోతున్నట్టు తెలిపారు. బుధవారం

మిగతా 2లో

నిరుద్యోగ యువతకు.. బర్రెలక్క

## పదునైన ఆయుధం



**" తెలంగాణ అసెంబ్లీ ఫలితాలలో**
**బర్రెల అక్క..... లెక్క కానుందా???!!!**
**సర్వేలు తారుమారు?**
**తెరపైకి ఆంధ్ర మేధావులు..**
**జేడీ లక్ష్మీనారాయణ, యానం మాజీ**
**మంత్రి మల్లాడి కృష్ణారావు**

ఈనెల 30 తారీఖున తెలంగాణ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో సర్వే సంస్థలు మిశ్రమ ఫలితాలు ఉంటాయని ఒక దశలో హంగ్ ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని సర్వే

మిగతా 3 లో

### మోడీ, కేసీఆర్

# ఇద్దరూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, దాన్ని ఈ ఎన్నికల్లో నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. నాగార్జునసాగర్ వంటి గొప్ప ప్రాజెక్ట్ కట్టిన ఘనత ఇందిరా గాంధీకి దక్కుతుందన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు లేకుంటే తెలంగాణ ఎలా ఉండేదని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల కార్యక్రమాన్ని తీసుకువచ్చారని గుర్తుచేస్తూ ఆమెను దూషిస్తూ మాట్లాడటాన్ని ఖండించారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రైతులకు రుణమాఫీ రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్లించి దుర్వినియోగం చేస్తున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఒంటరిగా పోరాటం చేస్తుందని, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కలిసి కాంగ్రెస్‌పై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్, నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ అభ్యర్థి ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, డీసీసీ బీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది మేమే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించాలన్నారు. ఉత్తరప్రదేశ్ మాదిరి తెలంగాణలో కూడా బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వకుండా కాంగ్రెస్ అవమానించిందన్నారు. మహిళా కోటాలో ఎస్సీ, ఎస్టీ కోటా ఉండాలని.. మొదటి నుంచి బీఎస్పీ ఈ విషయం చెప్తోం దన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్‌ను వదిలి.. ప్రజల సేవ కోసం వచ్చారని తెలిపారు. పార్టీని గెలిపించి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు. తమ పార్టీ అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్‌పై జరిగిన దాడి బీఆర్ఎస్, కాంగ్రెస్ జరిపించిన దాడులని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఎస్పీ.. గతంలో కంటే ఎక్కువ స్థానాలను గెలవబోతోందని అన్నారు. బీసీ వాదం ఎత్తుకున్నందుకు జానయ్యపై మంత్రి జగదీశ్‌రెడ్డి 70కి పైగా కేసులు పెట్టించారని విమర్శించారు. అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ మాట్లాడుతూ.. చావు నోట్లోకి వెళ్లి ప్రజల ఆశీర్వాదంతో తిరిగి వచ్చానని చెప్పారు.

### రేపు ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు పై

## సుప్రీంలో విచారణ


(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ రఘురామ సవాలు చేశారు. ఈ క్రమంలో జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం శుక్రవారం జరిపే విచారణ జాబితాలో రఘురామ పిటిషన్‌ను చేర్చింది. పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టనున్నది.

## బిఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

### బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘం రాజు

**యాచారం- ప్రభాత సూర్యుడు:** బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘం రాజు అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మరొకసారి అవకాశం ఇవ్వండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఎన్నికల్లో భాగంగా నానక్ నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందించి దేశంలోనే నెం.1రాష్ట్రంగా పేరుగాంచిందని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చారని రాజు వివరించారు. నియోజకవర్గ ప్రజలకు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎల్లప్పుడూ సేవకుడుగానే ఉంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అత్యధిక నిధులు తీసుకువచ్చి అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చి హడావుడి చేసే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని తెలిపారు. ఈనెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంఘం రాజు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దంతుక జంగయ్య, కందుకూరి శీను, కందుకూరు సాయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణంలో పటిష్టమైన పునాది విద్య

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మెరుగైన సమాజ నిర్మాణానికి విద్య అవసరమన్నారు. విద్య నైతిక విలువలను, జీవన విలువలను అందిస్తుందని తెలిపారు. ఉన్నతమైన విద్య విజ్ఞానాన్ని అందించడమే కాకుండా సమాజ పునర్ నిర్మాణంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆధ్మాత్మిక కేంద్రంగా ఉన్న పుట్టపర్తిలో సమగ్రమైన విద్యను సత్యసాయి ట్రస్టు ద్వారా అందిస్తుండడం అభినందనీయమన్నారు. 'సత్యం వద ధర్మం చర' అన్న నినాదాన్ని సత్యసాయిబాబా ప్రకటించినట్టుగా ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మాన్ని ఆచరించాలని సూచించారు. మహాత్మాగాంధీ కూడా సత్యశోధన ప్రాధాన్యతను ఎప్పుడూ చెప్పేవారని గుర్తు చేశారు. దీనికి ముందు 14 మందికి పిహెచ్‌డిలు, 500 మందికి డిగ్రీలు, పిజి పట్టాలు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 21 మందికి బంగారు పతకాలను అందజేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ప్రాచీన ఆధ్యాత్మిక సంపద ఎంతో విలువైనదన్నారు. ప్రాచీన గురుకుల విద్య తరహాలోనే సత్యసాయి విద్యా సంస్థల్లోనూ విద్యను అందించడం ముదావహమని పేర్కొన్నారు. లోక సమస్త సుఖీనోభవంతు' అని వేదాల్లో చెప్పినట్టుగా మన ప్రాచీనపరంపర శాంతి, సౌభ్రాతృత్వాలను కోరుకుంటుందని తెలిపారు.

'విద్యా దదాతి వినయం వినయాద్వాతి పాత్రతాం' అని చెప్పినట్టుగా విద్య ద్వారా వినయం వినయం ద్వారా అర్హత అర్హత ద్వారా సంపద అన్నీ వస్తాయని వివరించారు. సమగ్రమైన విద్యను పొందడం ద్వారా విజ్ఞానం పొందడమే కాకుండా సమాజాభివృద్ధికి తోడ్పడినవారమవుతామన్నారు. సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ హాలులో జరిగిన స్నాతకోత్సవాన్ని విశ్వవిద్యాలయం ఛాన్సలర్ కృష్ణమాచారి చక్రవర్తి ప్రారంభించారు.

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, వైస్ ఛాన్సలర్ రాఘవేంద్ర ప్రసాద్ ప్రసంగించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్, సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఎస్.నాగానంద్ తదితరులు పాల్గన్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతికి విమానాశ్రయంలో అధికారులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఘనస్వాగతం పలికారు. ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాలులోని సత్యసాయి మహాసమాధిని రాష్ట్రపతి దర్శించుకున్నారు.

# బీఆర్ఎస్ ఓటమి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్రంలోని పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టిస్తానన్న కేసీఆర్.. రూరల్ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో ఒక్కరికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. వారం రోజులు ఓపిక పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, తమ కష్టాలన్నీ తీరుస్తుందని చెప్పారు. ధరణి ఎత్తేసి భూభారతి ద్వారా ప్రజల భూములు కాపాడుతామని అన్నారు. రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. గజ్వేల్ సభలో మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రాదని కేసీఆర్‌కు తెలిసిపోయిందని, గజ్వేల్‌లో ఓడిపోతానని కామారెడ్డి పారిపోయినట్టు విమర్శించారు. కానీ కామారెడ్డిలో తాను కేసీఆర్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తానని, గజ్వేల్‌లో నర్సారెడ్డి చేతిలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట ప్రజలను మోసం చేసినట్టు గజ్వేల్ ప్రజలను రెండుసార్లు మోసం చేసి గెలిచారని తెలిపారు. సీఎం కేసీఆర్ బక్కటోడు కాదని బకాసురుడని అన్నారు. కావేరి సీడ్స్ కంపెనీని కాపాడుకొని వరి ధాన్యాన్ని రూ.4,250కు కేసీఆర్ విక్రయించుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు మాత్రం రూ.1,960లే ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. మిల్లర్లు, ప్రభుత్వం కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను ఓడగొట్టడానికి వేటగాడుగా మారుతున్నానని అన్నారు. నారాయణఖేడ్ సభలో మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని బండకేసి కొడితే.. సర్పంచ్‌ల బిల్లులు అవే వస్తాయని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన గాడిదకు గడ్డేసి.. ఆవుకు పాలు పిండినట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. సంజీవరెడ్డి, షెట్కర్ కుటుంబాలు కలిస్తే కేసీఆర్ జేజమ్మ వచ్చినా ఇక్కడ కాంగ్రెస్ గెలుపు ఆపలేరన్నారు. పార్టీని ఐక్యంగా ఉంచడం కోసం సురేష్ షెట్కర్ తన టిక్కెట్‌ను సంజీవరెడ్డికి ఇచ్చారన్నారు. గ్రామ పంచాయతీలుగా గుర్తించిన తాండాలకు నిధులు కేటాయించలేదని తెలిపారు. చెరకు ఫ్యాక్టరీ మూతపడటంతో ఇక్కడి రైతులు వలస కూలీలుగా పనికి వెళ్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# బీఆర్ఎస్‌దే విజయం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. త్వరలోనే దానిని పెంచుతామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి, ఎవరు గెలిస్తే రాష్ట్ర గౌరవం పెరుగుతుందో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని దళితులంతా ధనికులు అయ్యే వరకు దళిత బంధు పథకం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, వచ్చే ఏడాది మిషన్ మేడ్‌లో పేదలకు ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తనకు పదవులపై ఆశలేదని, తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

**కాంగ్రెస్ అంటేనే దళారుల రాజ్యం**

కాంగ్రెస్ ధరణి తొలగిస్తే రైతులు ఆగం కావడమే కాక సంక్షేమ పథకాలు పక్కదారి పడతాయన్నారు. దాంతో దళారీ వ్యవస్థ వచ్చి రాష్ట్రం అధోగతి పాలవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డు పూర్తికావడంతో పాలమూరుకు రవాణా సమస్య తగ్గిందన్నారు. మినీ ట్యాంక్‌బండ్, కేటీఆర్ పార్క్ వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు దివిటీపల్లి దగ్గర రూ.10వేల కోట్లతో అమరరాజా బ్యాటరీ కంపెనీ రావడం శ్రీనివాస్ గౌడ్ కృషికి నిదర్శనమన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమాగం

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట, యాద్రాద్రి జిల్లాలోని చౌటుప్పల్, కోదాడ పట్టణాల్లో నిర్వహించిన రోడ్ షోలలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ వల్లే కాళేశ్వరం నుంచి ఇక్కడికి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కోదాడలో బీజేపీకి అభ్యర్థి లేకనే జనసేనకు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మోడీ ఆరోజు సిలిండర్‌కు మొక్కి ఓటు వేయాలని చెప్పిండని, అనంతరం మన నెత్తిమీద కూర్చుని రూ.600 సిలిండర్ రూ.1200 చేశాడని ఆరోపించారు. ఇక్కడ పాలిటెక్నిక్ కాలేజీ కూడా వస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఆకలి చావులు, ఆత్మహత్యలు అని అన్నారు. ఏ పార్టీకి వ్యతిరేకంగా అయితే నందమూరి తారకరామారావు పార్టీ పెట్టారో ఇప్పుడు టీడీపీ వాళ్లు ఆ పార్టీకి ఓటేస్తారా అని ప్రశ్నించారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మునుగోడు ప్రజలకు ఫ్లోరిన్ నీరు తాగించారని, దాంతో వారి కాళ్లు, చేతులు వంకర్లు పోయి అనేక అనారోగ్యాలకు గురయ్యారన్నారు. చౌటుప్పల్ పట్టణంలో మిషన్ భగీరథ పైలాన్ ఏర్పాటుచేసి మంచినీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు వస్తాయన్నారు. ఎరువుల కోసం దుకాణాల ముందు క్యూలో నిలబడాలా, కరెంట్ కోసం అర్ధరాత్రి మళ్లీ పొలాల వద్దకు వెళ్లి పాములు, తేళ్లు కరిచి చనిపోవాలా అని ప్రశ్నించారు. కేవలం డబ్బుల కోసం రాజకీయాలు చేసి డబ్బులతోనే జనాలను కొనొచ్చని భావిస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడించి తగిన బుద్ధిచెప్పాలన్నారు.

### బువ్వ పెట్టే బిఆర్ఎస్‌కి ఓటు వేస్తారా

# కాటేసే కాంగ్రెస్‌కి ఓటు వేస్తారా

### బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**మంచాల - ప్రభాత సూర్యుడు :** మంచాల మండలంలోని వేంకటేశ్వర తాండ, దాద్ పల్లి, చీదేడు, రంగాపూర్ , ఎల్లమ్మతాండ గ్రామాలలో రోడ్ షో నిర్వహించి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సేవకుడని, అత్యధిక పించన్లు ఇచ్చి వృద్ధులను ఆదుకుంటున్నారని, రైతు బంధు తో రైతులకు సహాయ పడుతున్నారని, దళిత బంధు ద్వారా దళితుల కుటుంబాలను ఆదుకుంటున్నారని, ఇలా చెప్పుకుంటే అన్ని వర్గాలకు అండగా నిలబడుతున్నారని



గత ప్రభుత్వాలకు అవకాశమిచ్చినా ఏమి చెయ్యలేరని విఫలమయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై రంగాపూర్ నివాసులు మంచాల మండల సీనియర్ నాయకులు కుకుడాల మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు మంచిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయా గ్రామాలలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తాని మంచిరెడ్డి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ నర్మదా, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్, వివిధ గ్రామాల సర్పం చులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7 నుంచి 'యువగళం'

**అమరావతి- ప్రభాత సూర్యుడు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ పరిణామాల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిచిపోయిన నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ఈ నెల 27న పున:ప్రారంభం కానుంది. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ లభించడంతో పాదయాత్రను తిరిగి కొనసాగించాలని లోకేశ్ నిర్ణయించుకున్నారు. చంద్రబాబు అరెస్టు కారణంగా సెప్టెంబరు 9న పాదయాత్రకు బ్రేక్ ప్రకటించిన కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని పొదలాడ నుంచి తిరిగి ప్రారంభం కానుంది. అయితే ముందుగా నిర్దేశించుకున్నట్టుగా యువగళం యాత్ర ఇచ్ఛాపురం వరకు కొనసాగదు. డిసెంబర్ చివరిలో విశాఖపట్నంలోనే ముగియనుంది. దాదాపు రెండున్నర నెలలపాటు విరామం రావడం, మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విశాఖపట్నంలో ముగించాలని లోకేశ్ నిర్ణయించుకున్నారు. 27న పున:ప్రారంభమై రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ పట్టణ, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కొన్ని నియోజకవర్గాల మీదుగా విశాఖపట్నం చేరుకున్నాక అక్కడ పాదయాత్రను ముగించనున్నారు.

## ఫింగర్‌ప్రింట్ క్లోనింగ్ ముఠా గుట్టురట్టు

-ఖాతాదారులకు తెలియకుండానే డబ్బులు కొట్టేస్తున్న నిందితులు
-ఆరుగురు నిందితుల అరెస్టు




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** బ్యాంక్ ఖాతాదారులకు తెలియకుండానే వారి డబ్బులను కొట్టేస్తున్న ఫింగర్‌ప్రింగ్ క్లోనింగ్ ముఠాను సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను నుంచి రెండు ల్యాప్ టాప్‌లు, 13 డెబిట్స్‌కార్డులు, నకిలీ వేలిముద్ర లు తయారు చేస్తున్న మిషన్లతోపాటు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ కవితతో కలిసి జాయి ంట్ సీపీ డాక్టర్ గజారావుభూపాల్ తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అసధరన్, రఫీ, ఉదేరు కిరణ్, మాహ్మద్ ఐయాజ్, సీహెచ్ నరేంద్ర, యువరాజ్, శివక్రిష్ణా, కే.శ్రీను, తరు ణ్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. 'ఫినో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్'కు ముంబారు, మహారాష్ట్రా, సికింద్రాబాద్ బ్రాంచ్‌లున్నాయి. 'ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్'కు ఆర్‌బీఐ ద్వారా లైసెన్స్‌ను పొందారు. ఎలాంటి ఓటీపీ లేకుండానే, ఆధార్‌తోపాటు వేలిముద్రల సహాయంతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఈ సంస్థ నుంచి కే.శ్రీను ఎజెన్సీని తీసుకున్నాడు. దాంతో అతనికి ఓ ఐడీనీ ఇచ్చింది. ప్రతిరోజు పెద్దఎత్తున డబ్బులు ట్రాన్స్‌ఫర్ అవుతుండడాన్ని గమనించిన శ్రీను అందులో అవగాహన పెంచుకున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నెల్లూర్‌కు చెందిన ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లో పనిచేస్తున్న సీహెచ్ నరేంద్రా, టెక్నికల్ సపోర్టుకోసం ఇయాజ్‌తోపాటు మరికొందరితో కలిసి ఒక ముఠాగా ఏర్పాటు చేశాడు. ఆన్‌లైన్‌లో హీట్ మెషిన్‌తోపాటు ఇమేజ్ ప్యాక్‌స్టాంప్ మెషీన్‌ని ఆర్డర్ చేశారు. పాలిమర్ లిక్విడ్, పేపర్లను, ప్లాస్టిక్‌ను కొనుగోలు చేశారు. ఈ సేవా, భూ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి వేలిముద్రలను సేకరించారు. వాటిని క్లోనింగ్ చేసి దాదాపు నకిలీ వేలిముద్రలను తయారు చేశారు. వాటి సహాయంతో వివిధ మార్చంట్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్) ఐడీల ద్వారా డబ్బులను కొట్టేస్తున్నారు. అనుమానం వచ్చిన 'ఫినో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్'రిజినల్ హెడ్ టీ.నరేష్ పోలీసులకు ఫిర్యాద చేశారు. కేసునమోదు చేసుకుని విచారించిన సైర్‌క్రైమ్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. విచారించడంతో దాదాపు 2500 వేలిముద్రలను సేకరించిన నిందితులు, రూ.10లక్షలు కొల్లగొట్టారని తేల్చారు. పరారీలోవున్న రఫీ, యువరాజ్, తరుణ్‌ల కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ ఆర్‌జీ శివమారుతీ, సీఐ ఎస్.సీతారాములు, ఎస్ఐ వై.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన



**హిమాయత్‌నగర్- ప్రభాత సూర్యుడు:** గత నెల రోజులుగా నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు విద్యార్థినిలు వాపోయారు. నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో కనీస సౌకర్యాలు, మంచినీటి సరఫరా చే యాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు బుధవారం బషీర్‌బాగ్ లోని నిజాం కళాశాల ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.దీంతో ట్రాఫిక్ కు అం తరాయం ఏర్పడడంతో పోలీసులు ఎంత సర్ది చెప్పిన విద్యార్థులు ఆందోళనను కొన సాగిం చారు.కళాశాల ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైఠాయించారు. దీంతో పోలీసులు విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తర లించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థు లు మాట్లాడుతూ గత నెల రోజులుగా హాస్టల్ లో మంచినీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందు లు ఎదుర్కొంటున్నామని చెప్పారు.మంచినీటి సమస్య, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించా లని పలుమార్లు ప్రిన్సిపాల్ కు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష రూపాయల ఖర్చుతో బోరుబావి మోటర్ బాగు చేయించామని అధికారులు చె ప్పారని, అయినా నీటి సమస్య మాత్రం పరి ష్కారం కాలేదని విచారం వ్యక్తం చేశారు.గత నెల రోజుల నుంచి తాగడానికి కనీస నీటి సమస్యలను పరిష్కరించ లేకపోవడం దారు ణమన్నారు.ఇప్పటికైనా నీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నిరుద్యోగ యువతకు.. బర్రెలక్క పదునైన ఆయుధం





" తెలంగాణ అసెంబ్లీ ఫలితాలలో బర్రెల అక్క.... లెక్క కానుందా? సర్వేలు తారుమారు?
తెరపైకి ఆంధ్ర మేధావులు.. జేడీ లక్ష్మీనారాయణ, యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు

- తలకిందులు కానున్న సర్వే సంస్థల అంచనాలు
- కెసిఆర్‌కు రిటర్న్ గిఫ్ట్
- ఏకమవుతున్న దళిత బహుజన వర్గాలు
- 119 నియోజకవర్గాలలో బర్రెలక్క ప్రభావం
- గెలుపుకై తెలంగాణ యువత ఏకం

**పటాన్‌చెరు- ప్రభాత సూర్యుడు**

ఈనెల 30 తారీఖున తెలంగాణ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో సర్వే సంస్థలు మిశ్రమ ఫలితాలు ఉంటాయని ఒక దశలో హంగ్ ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని సర్వే సంస్థలు తెలిపిన విషయాలను చూస్తూ ఉన్నాం. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ఘోరంగా ఓడిపోతున్నట్లు కొన్ని సర్వే సంస్థలు తెలిపాయి. అనూహ్యంగా శిరీష అలియాస్ బర్రెలక్క అనే 25 సంవత్సరాల దళిత మహిళ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుండి నిరుద్యోగ యువతీ, యువకుల, పక్షాన ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నదన్న విషయం తెలిసిందే. కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కసితో ఉన్న తెలంగాణ నిరుద్యోగ యువత సోషల్ మీడియా వేదికగా బర్రెల అక్కకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్న విషయం చూస్తున్నాం. కొల్లాపూర్ పోటీ లో ఉన్న ప్రధాన పార్టీ లైన బి.ఆర్.ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు ముచ్చెమటలు పట్టిస్తున్న బర్రె లెక్కను కట్టడి చేయాలని వివిధ రూపాల్లో బర్రెల అక్క ప్రచారానికి పర్మిషన్ ఇవ్వక రకరకాల అవాంతరాలు కల్పిస్తూ వారి కుటుంబం సభ్యులపై బహుతిక దాడులకు పాల్పడుతూ కత్తులతో బర్రె లెక్క తమ్ముళ్లను హత్య చేయడానికి మంగళవారం జరిగిన సంఘటనతో ఈ వార్త తెలంగాణ రాష్ట్రం మొత్తానికి దాహనంగా ప్రాకటంతో తెలంగాణ సమాజం ఉలిక్కి పడింది. నిరుపేదైన దళిత మహిళకు అన్యాయం జరిగిందని తెలంగాణలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల నిరుద్యోగ యువత భగ్గుమంటున్నది. పది సంవత్సరముల నుండి ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్లు లేకుండా వేసిన కొన్ని నోటిఫికేషన్లు కోర్టుల చుట్టు తిరుగుతూ ఆఖరికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షలలో అవకతవకలు జరగడం ప్రశ్నాపత్రాలు లీక్ అవడం, మళ్లీ వేసిన నోటిఫికేషన్లను న్యాయస్థానాలు కొట్టివేయడంతో తెలంగాణ యువత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆగ్రహంతో ఉన్నారు. సమయం ఆసన్నమైనదని కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ యువత కసితో ఉన్నది. బర్రెలక్క ఇష్యూ ఒక ఆయుధంగా తెలంగాణ యువతి యువకులకు దొరకడంతో కసి తీర్చుకోవాలని కక్షతో బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో కొల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా బర్రె లక్కను గెలిపించాలని తెలంగాణ నిరుద్యోగ యువత ఏకత్రాటిపైకి రావడం చూస్తున్నాము. బర్రెలక్క ఇష్యూను కొల్లాపూర్ కే పరిమితం చేయకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రం మొత్తానికి కెసిఆర్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ నిజస్వరూపాన్ని సోషల్ మీడియా వేదికగా తెలంగాణ ఓటర్లలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీనితో బర్రె లెక్కను అంతమొందించాలని కుట్రతో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పథకం రూపొందించినట్లు నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో ప్రచారం చేస్తున్న విషయం చూస్తున్నాం. బర్రెలక్క అంశం తెలంగాణకే పరిమితం కాకుండా యావత్తు దేశంలోనే చర్చనీయాంశంగా మారింది. కెసిఆర్ ను దెబ్బ కొట్టాలని అదునుగా చూస్తున్న ఆంధ్ర మేధావులకు, తెలంగాణ మేధావులకు పదునైన ఆయుధంగా దొరికింది. అందుకే యానం మాజీ మంత్రి అయిన మల్లాడి కృష్ణారావు, మాజీ సిబిఐ



అధికారి జేడీ లక్ష్మీనారాయణ లు వెంటనే స్పందించి బర్రె లెక్కకు మద్దతుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు బర్రె లెక్కకు రక్షణ కల్పించాలని పోలీసు ప్రొటెక్షన్ అందించాలని ఎన్నికల కమిషన్లకు ఫిర్యాదు చేయడమే కాకుండా బర్రె లెక్క గెలుపుకై కావలసినంత ఆర్థిక సహాయం చేస్తుండడం చూస్తూ ఉన్నాం. తెలంగాణ ప్రభుత్వ వ్యతిరేక వర్గాలు మొత్తం బర్రెల అక్కకు అండగా నిలుస్తున్నాయి. దీనితో వారం రోజు లోపల తెలంగాణలో జరిగే ఎన్నికలలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత అమాంతం పెరిగిపోవడంతో అధికార బీఆర్ఎస్ పార్టీ 119 నియోజకవర్గాలలో దిక్కుతోచని స్థితిలో పడినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలపై సర్వే సంస్థలు చేసిన రిపోర్టు తలకిందులయ్యే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ మేధావి వర్గం అంటుంది. ఈ నెల 30న పోలింగ్ రోజున బర్రెలక్క ప్రభావం కచ్చితంగా ప్రజా వ్యతిరేక నిర్ణయంగా ప్రజలు ఓటు వేస్తారని మేధావి వర్గం చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు పుస్తెలు తాకట్టు పెట్టుకున్నారు

- బిజెపి అభ్యర్థి నోముల దయానంద గౌడ్‌జి
- మల్'రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి
- గిరిజనుల అభివృద్ధి కోసం బిజెపి సమగ్ర ప్రణాళికలు

**యాచారం - ప్రభాత సూర్యుడు**

యాచారం మండలంలోని పలుగ్రామాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ప్రచార యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పార్టీలకు మనం అవకాశం ఇచ్చామని, మన దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీని బలపరిచేందుకు బీజేపీ ఓటు వేయాలని కోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటే బిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికి మంచిరెడ్డి 15 ఏండ్లు పాలించాడు. అసైన్డ్ భూములు, పట్టా భూములు పేదల దగ్గర బెదిరించి కొనుక్కొని వాటిని కోట్లకు అమ్ముకుంటున్నాడు. ఇప్పుడు అవన్నీ కుమ్మరించి మళ్ళీ గెలిచే ప్రయత్నం చేస్తున్నాడని, నియోజకవర్గంలో అతని ఆటలు సాగవని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంగారెడ్డిని మల్'రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి అని ఎద్దేవా



చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ బీఆరెస్ ప్రభుత్వం చేసిన ఆరాచకాలే కేసీఆర్ ను ఇంటికి సాగనంపుతాయని అన్నారు.

యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాంద్ర రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతిపరులకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని, ప్రజలు ఎప్పుడో కాంగ్రెస్ ని మరిచిపోయారని, పెయిడ్ మీడియాతో సామాజిక మాధ్యమాల్లో ఊదరగొట్టినంత మాత్రాన ప్రజల్లో ఉన్నట్టు కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్ యాదగిరి రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, మాధవాచారి, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ బండారం బయటపెట్టిన నిర్మలా సీతారామన్

### -మంత్రి హరీశ్‌రావు చేతులు జోడించి రైతులకు విజ్ఞప్తి
### - కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాయిలకాడ మీటర్లు పెట్టేందుకు అంగీకరించినట్లే




**సిద్దిపేట- ప్రభాత సూర్యుడు**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ తప్ప ఇతర ప్రాంతాలలో మోటార్లకు మీటర్లు పెట్టారని బీజేపీ, కాంగ్రెస్ బండారం బయటపెట్టారని మంత్రి హరీశ్ రావు అన్నారు. చేతులు జోడించి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాయిలకాడ మీటర్లు పెట్టేందుకు అంగీకరించినట్లేనని అన్నారు. బుధవారం శివ అనుభవ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు అబద్ధాలతో బీజేపీ నాయకులు అదరగొట్టే ప్రయత్నం చేశారని, మోటార్లకు మీటర్ల అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కుండ బద్దలు కొట్టారన్నారు. తెలంగాణ బీజేపీ నాయకులు ఓట్ల కోసం ఏం ముఖం పెట్టుకొని తిరుగుతారని, ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, అరవింద్ ఓట్లు ఎలా అడుగుతారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టను అని కరాఖండిగా అసెంబ్లీలో చెప్పిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. 12 రాష్ట్రాల్లో ఇప్పటికే మీటర్లు పెట్టారని, మరికొన్ని దరఖాస్తు వచ్చాయని నిర్మలనే తెలిపారని తెలిపారు. రైతుల పక్షాన నిలబడ్డది ఒక్క కేసీఆర్ మాత్రమేనని, కాంగ్రెస్ పాలిత రాజస్తాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మీటర్లు పెట్టేందుకు అంగీకరించాయని, తప్పిపోయి తెలంగాణలో గెలిస్తే ఇక్కడ కూడా మీటర్లు పెడతారని అన్నారు. 5 గంటల కరెంట్ అని శివకుమార్ బట్టబయలు చేశారని, కాంగ్రెస్, బీజేపీ రెండు రైతుల పాలిత శత్రువులని అన్నారు. యూపీఏ వేసిన స్వామినాథన్ కమిటీని ఆ పార్టీ తుంగలో తొక్కిందని, మోడీ గెలవగానే అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. బీజేపీ పాలిత యూపీ, అస్సాం, మణిపూర్‌లో మీటర్లు పెట్టారని, ఇండియా కూటమి తమిళనాడు, బెంగాల్, కేరళలో పెట్టారని, బీజేపీ, కాంగ్రెస్ సంబంధం లేకుండా ఏపీ, మేఘాలయలో మీటర్లు పెట్టాయని, మోటార్లకు మీటర్లు పెట్టనని అసెంబ్లీలో ప్రకటించిన ఏకైక రాష్ట్రం, సీఎం కేసీఆర్ అని అన్నారు. 69 లక్షల రైతుల ప్రాణాలు ముఖ్యమని అన్నారు. రైతును నిలబెట్టింది కేసీఆర్, మనం ఇప్పుడు కేసీఆర్‌ను నిలబెట్టాలని కోరారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104 ఉండగా 2023లో రూ.3,17,117లకు పెరిగిందన్నారు. 2014లో 10వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు మొదటి స్థానానికి ఎదిగిందని, సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిన కృషితో ఇది సాధ్యమైందన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.1,72,000 మాత్రమే అంటే తెలంగాణ కన్నా రూ.1,45,000 తక్కువ మీ అసమర్ధతను ఎందుకు ఒప్పుకోలేదని అన్నారు. అప్పుల గురించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చెప్పడం నిజంగా సిగ్గుచేటని, 2014లో కేంద్రంలో మీరు అధికారంలోకి వచ్చేనాటికి దేశం మీద ఉన్న అప్పు దాదాపు రూ.55 లక్షల కోట్లు, ఇప్పుడు రూ.155 లక్షల కోట్లు దాటిందని అన్నారు. అంటే ప్రతి నెల దాదాపు రూ.లక్ష కోట్లు అప్పు చేసిన ఘనత మీదన్నారు. అప్పులు తగ్గిస్తున్నామని పచ్చి అబద్ధాలు చెప్పడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కొంత జీతాలు ఇవ్వడంలో ఆలస్యం అయ్యిందని, ఇబ్బంది జరిగిన మాట వాస్తవమని తెలిపారు. కేంద్రంలో మనం కీలక పాత్ర పోషిస్తాం, కేసీఆర్ ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని, రాబోయే రోజుల్లో మొదటి తేదీన వేతనం ఇచ్చేలా చూస్తామన్నారు. 9 ఏళ్లలో 133 శాతం వేతనాలు పెంచింది బీఆర్ఎస్ అని, నాడు జీతాలు, పింఛనర్లపై రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తే నేడు రూ.60 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాం అంగన్వాడీ, ఆశా, వీఏవోలను గుర్రాలతో తొక్కించారన్నారు. వీఆర్ఏ,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసింది కేసీఆర్ అని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు, పింఛనర్లు, చిరు ఉద్యోగులు ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, కొండం సంపత్ రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ట్విన్స్ అండర్-8 అదుర్స్



**బంజారాహిల్స్-ప్రభాత సూర్యుడు:** నగరానికి చెందిన సూపర్ ట్విన్స్ చెస్ ఛాంపియన్స్ అమయ, ఆనరు అగర్వాల్లు వరల్డ్ అండర్-8 ఛాంపియ న్షిప్‌తో సత్తాచాటారు. అండర్-8 కేటగిరీలో అమయ బెస్ట్ గర్ల్ ఛాంపియన్‌గా, అనరు బెస్ట్ బారు ఛాంపియన్‌గా నిలిచారు. ఈ ట్విన్స్ సాధించిన విజయాలను బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోచ్‌లు చైతన్య, స్రవంతిలు మాట్లాడారు. వంబర్ మాసంలో ఈజిప్ట్, సెర్బియాలో జరిగిన వరల్డ్ చెస్ ఛాంపియన్షిప్‌లో తమ రేటింగ్‌నీ పెంచుకొని బెస్ట్ చెస్ ఛాంపియన్‌గా నిలిచారన్నారు. వరల్డ్ ఛాంపియన్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉందని, ఒక సంవత్సరం లోనే ఇలాంటి విజయలు నయోదు చేయడం అరుదైన విషయమన్నారు. మరిన్ని ఇంటర్నేషన్ విజయాలు సాధి స్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ సందీప్ నాయుడు, తనాషా అగర్వాల్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ



**రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలైన 48-ఇబ్రహీంపట్నం, 49-ఎల్బీనగర్, 50-మహేశ్వరం, 51-రాజేంద్రనగర్ 52-శేరిలింగంపల్లి, 53-చేవెళ్ల, 83-కల్వకుర్తి, 84-షాద్‌నగర్ సెగ్మెంట్ల పరిధిలో 1419 ప్రాంతాల్లో 3453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబర్ 11 నాటికి రూపొందించబడిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 35 లక్షల 23 వేల 219 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్లలో 80 ఏండ్లు పై బడిన సీనియర్ సిటిజన్లు 43 వేల 775 మంది ఉండగా, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన వికలాంగులు 45 వేల 102 మంది ఉన్నారని తెలిపారు. వీరు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా ఫారం-12 (డి) పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇళ్లకు పోలింగ్ అధికారుల బృందాలు వెళ్లి పూర్తి పారదర్శకంగా వీడియో చిత్రీకరణ నడుమ వారి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నాయని, సీక్రెట్ ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్ మెంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే 13 శాఖల ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు నిర్దేశించిన తేదీలలో ఆర్.ఓ కార్యాలయాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఈ నెల 20వ తేదీ నుండి ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హౌమ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు 1792 మంది ఓటు హక్కు హౌమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకున్నారని, పోలీస్ సిబ్బంది 1520 మంది ఓటు హక్కు పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో పోలింగ్ ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ కల్పించబడదని స్పష్టం చేశారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా ఇప్పటికే మొదటి ర్యాండమైజెషన్ ద్వారా ఆయా నియోజకవర్గ కేంద్రాలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లను తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లాలో అన్ని సెగ్మెంట్లను కలుపుకుని 280 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారని అన్నారు. 31 మందిని తిరస్కరించడం జరిగిందని, 40 మంది ఉపసంహరణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు 209 మంది బరిలో ఉన్నారని, వారికి గుర్తులను కేటాయించడం జరిగిందని తెలిపారు. మైక్రోఅబ్జర్వర్లు 283 మంది, పీ.ఓలు 3803 మంది, ఏ.పీ.ఓలు 3803, ఓ.పీ.ఓలు 7606 లు కలుపుకుని మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజెషన్ ద్వారా బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు, ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా 270 సెక్టార్లను ఏర్పాటు చేస్తూ ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని, అనునిత్యం 24 గంటలపాటు ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించేందుకు వీలుగా అత్యాధునిక సాంకేతికతో కూడిన పీ.టీ.జెడ్ కెమెరాలను నిఘా బృందాల వాహనాలకు అమర్చడం జరిగిందని వివరించారు. తనిఖీల సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు నగదు, మద్యం, బంగారం కలుపుకొని 148 కోట్ల 98 లక్షల 98 వేల 473 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేస్తున్నామని అన్నారు. సీ.విజిల్ యాప్ ద్వారా 403 ఫిర్యాదులు అందాయని, మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

# 'హంగ్' కోసం బీజేపీ ఆరాటం

### -'మీట్ ది ప్రెస్'లో ఏఐఎమ్ఐఎమ్ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్- ప్రభాత సూర్యుడు:** గాంధీభవన్ రిమోట్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ చేతుల్లో ఉందనీ, ఆయన ఎలా చెప్తే, ఇక్కడి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అలా నడుస్తారని ఆలిండియా మజ్లిస్ ఏ ఇత్తెహదుల్ ముస్లిమీన్ (ఏఐఎమ్ఐఎమ్) అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. రేవంత్‌రెడ్డి పక్కా ఆర్ఎస్ఎస్ వాది అనీ, గతంలో ఆయన బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం కూడా చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో బుధవారంనాడిక్కడి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. ప్రస్తుత ఎన్నికల్లో తమపార్టీ 9 స్థానాల్లో పోటీ చేస్తున్నదనీ, మిగిలిన 110 నియోజవర్గాల్లో 'మామ' (సీఎం కేసీఆర్)కు మద్దతు ఇస్తున్నామనీ స్పష్టం చేశారు. బీజేపీని ఓడించాలంటే, ఓట్లు చీలకూడదనీ, అందువల్లే తాము బలంగా నిజమాబాద్ రూరల్, అర్బన్, కరీంనగర్, ముషీరాబాద్, మహబూబ్‌నగర్ వంటి స్థానాల్లో కూడా పోటీ చేయట్లేదన్నారు. కాంగ్రెస్ అసమర్థత వల్లే అక్కడ బీజేపీ గెలుస్తున్నదనీ, దాన్ని ఒప్పుకోలేకే తమపై నిందలు వేస్తున్నారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, క్రికెటర్ అజారుద్దీన్‌పై పోటీ చేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. ఆ స్థానం నుంచి తాము చాలా సంవత్సరాలుగా పోటీచేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో మతం ప్రాతిపదిక కాదనీ, తమది సెక్యులర్ పార్టీ అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌తో తమకు ఎలాంటి ఎన్నికల పొత్తు లేదనీ, అలాగని ప్రత్యర్థులమూ కాదన్నారు. ఎన్సీఆర్టీలో రామాయణం, మహాభారతం వంటి పాఠ్యాంశాలు చేర్చడంపై స్పందిస్తూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి వారి పాఠాల్ని ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హంగ్ రావాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదనీ, దానివల్ల వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలనేది ఆపార్టీ రాజకీయ ఎత్తుగడ అని విశ్లేషించారు. కానీ రాష్ట్ర ఓటర్లు చైతన్యవంతులనీ, ఆ అవకాశం బీజేపీకి ఇవ్వబోరని విశ్వాసం వ్యక్తంచేశారు. కార్యక్రమానికి విరాహత్ అలీ సమన్వయకర్తగా వ్యవహరించారు. టీయూడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్ఏ మాజిద్, హెచ్‌యూజే నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

## రాహుల్ ప్రియాంకల రోడ్‌షో

# జయప్రదం చేయాలి

**కుత్బుల్లాపూర్ -ప్రభాత సూర్యుడు**

ఈనెల 28న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ల రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా పార్టీ శ్రేణులతో కొంపల్లి ఏఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి చర్చించారు. రోడ్ షోలో ముఖ్య నాయకులు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొనేటట్టు చూడాలని ప్రణాళిక బద్ధంగా ఉండాలని ముఖ్య నాయకులతో ఆయన అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని బైక్ ర్యాలీతో రోడ్ షోను ప్రారంభించి ఇంద్ర సింగ్ నగర్ ,వాణి నగర్ , మహేంద్ర నగర్ ,ప్రతాప్ ఎస్టేట్స్, సంజీవయ్య నగర్ మీదుగా బాల్ రెడ్డి నగర్, చౌరస్తా వద్ద అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతిరెడ్డి, జోష్నా శివారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, ప్రేమ్ ,శ్రవణ్ కుమార్ , ప్రశాంత్ గౌడ్ ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215